ఆంధ్రజ్యోతి
గరిష్ఠం 33.0
కనిష్ఠం 23.4
ANDHRAJYOTHY
నల్లగొండ
5
మంగళవారం 6 ఆగస్టు 2024

ప్రాజెక్టుల నీటిమట్టం

ప్రాజెక్టు	పూర్తిస్థాయి	ప్రస్తుతం	ఇన్‌ఫ్లో	అవుట్‌ఫ్లో
	నీటి మట్టం (అడుగులు)		(క్యూసెక్కులు)	
సాగర్ (టీఎంసీలు)	590 (312.5050)	584.80 (296.8580)	3,75,178	1,96,027
మూసీ (టీఎంసీలు)	645 (4.46)	641.66 (3.61)	54.74	557.28
పులిచింతల (టీఎంసీలు)	175 (45.77)	131.88 (7.10)	67,112	32,390

చికెన్ ధరలు | లైవ్ : రూ.103 | డ్రెస్ : రూ.150 | స్కిన్‌లెస్ : రూ.170



సాగర్ నుంచి సాగరం వైపునకు
కృష్ణమ్మ

- ఏడాది విరామం తరువాత ఉరకలేస్తూ పరుగులు
- నాగార్జునసాగర్ 20 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల
- ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో పనిచేయని 2, 4వ నంబర్ టర్బైన్లు
- 2018లో గేట్ల ఆపరేటింగ్‌కు ఏర్పాటు చేసిన సెన్సార్ సిస్టం వృథా

మహాబలేశ్వరంలో పుట్టి.. కొండా కోనలు.. వాగులు వంకలు దాటుతూ.. అన్నదాతల ఆశల సౌధాలు అల్మట్టి, నారాయణపూర్, జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులను నింపి.. బిడ్డల పరవశాన్ని ఒడిన నింపుకొని నాగార్జునసాగర్‌కు చేరుకున్న కృష్ణమ్మ.. సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తడంతో సాగరం వైపునకు పరుగులిడుతోంది. ఏడాదిగా బోసిపోయిన నది, పరీవాహక ప్రాంతమంతా ఒక్కసారిగా కృష్ణమ్మ గలగలలతో పులకరించింది. ఒంపులు తిరుగుతూ.. సవ్వడులు చేస్తూ.. కృష్ణమ్మ నాగార్జునసాగర్ నుంచి 21కిలోమీటర్ల దూరంలో ఉన్న టెయిల్‌పాండ్‌కు,అక్కడి నుంచి 18కిలోమీటర్ల దూరంలో ఉన్న పులిచింతల ప్రాజెక్టుకు చేరుతోంది. పులిచింతల ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో 149కిలోమీటర్ల దూరం ప్రయాణించి.. వేల కిలోమీటర్లు అలుపెరగని ప్రయాణంతో అలసి సొలసిన కృష్ణమ్మ ఏపీ రాష్ట్రం ప్రకాశం బ్యారేజీకి చేరుకొని హంసల దీవి వద్ద సముద్రంలో ఏకమవుతుంది.

– నాగార్జునసాగర్



స్విచ్ ఆన్ చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు(312.5050 టీఎంసీలు) కాగా, సోమవారం రాత్రికి 584.60 అడుగులు(296.2810టీఎంసీలు)గా ఉంది. ఎగువ నుంచి 3,75178 క్యూసెక్కుల వరద వస్తోంది. సోమవారం ఉదయం 10 గంటలకు కలెక్టర్ నారాయణరెడ్డి, ప్రాజెక్టు సీఈ నాగేశ్వర్‌రావు, ఈఈ మల్లిఖార్జున్‌రావు ప్రాజెక్టు అధికారులతో కలిసి తొలుత ఆరు క్రస్ట్‌గేట్లను స్విచ్ ఆన్ చేసి ఐదు అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. దీంతో 546 అడుగులు ఎత్తు నుంచి కృష్ణమ్మ తెల్లని పాలపొంగుల నురగలు కక్కుతూ దిగువకు ఉరకలేసింది. గత ఏడాది సాగర్‌కు ఎగువ నుంచి వరద లేకపోవడంతో క్రస్ట్‌గేట్లను ఎత్తలేదు. కాగా, సోమవారం ఉదయం 10 గంటలకు ఆరు క్రస్ట్‌గేట్లను ఎత్తిన అధికారులు, క్రమంగా గేట్ల సంఖ్యను పెంచుతూ సాయంత్రం 7 గంటల సమయానికి 16 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తారు. రాత్రి 10 గంటలకు మరో నాలుగు గేట్లు ఎత్తి మొత్తం 20గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 1,50,580 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.5050టీఎంసీలు) కాగా, సోమవారం రాత్రి 10 గంటలకు 584.80 అడుగులు (296.8580 టీఎంసీలు)గా ఉంది. సాగర్ నుంచి కుడికాల్వ ద్వారా 8,221 క్యూసెక్కులు, ఎడమకాల్వ ద్వారా 6,325 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,501 క్యూసెక్కులు, 20 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 1,50,580 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ నుంచి మొత్తం 1,96,027 క్యూసెక్కుల నీరు విడుదల అవుతుండగా ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లను 12 అడుగుల మేరకు ఎత్తి, అలాగే రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేయడం ద్వారా మొత్తం 3,75,178 క్యూసెక్కుల నీరు సాగర్‌కు వచ్చి చేరుతోంది.

పనిచేయని ఆటోమెటిక్ గేట్ల ఆపరేటింగ్ సిస్టం



సెన్సార్

సాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తేందుకు 2018లో రూ.5కోట్ల వ్యయంతో ఆటోమెటిక్ సెన్సార్ సిస్టంను ఏర్పాటు చేశారు. కానీ, ఈ విధానం తరచూ మరమ్మతులకు గురవుతుండడంతో వినియోగించడం లేదు. 2018 తర్వాత 2019, 2020, 2021, 2022లో వరుసగా నాలుగేళ్ల క్రస్ట్ గేట్లను మ్యానువల్‌గానే ఎత్తారు. దీంతో కోట్ల రూపాయలు వృథా అయ్యాయి. టెక్నాలజీ యుగంలోనూ పాత పద్ధతిలో గేట్లను అపరేట్ చేస్తుండటంతో ఒక్కోసారి మొరాయించే అవకాశం ఉంది. 2022లో క్రస్ట్ గేట్లను ఎత్తే క్రమంలో 1వ నంబర్ గేటు మొరాయించింది. అప్పటికప్పుడు ప్రాజెక్ట్ అధికారులు మరమ్మతులు చేయించి గేటును పైకి ఎత్తారు. కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ సెన్సార్ సిస్టంను ఇప్పటికైనా అందుబాటులోకి తీసుకురావాలని నీటిపారుదలశాఖ నిపుణులు కోరుతున్నారు.

జలవిద్యుత్ కేంద్రంలో పనిచేయని 2, 4వ టర్బైన్లు



సాగర్‌కు వారం రోజులుగా వరద రాక ప్రారంభం కాగా, గత నెల 29వ తేదీ నుంచి ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని జెన్‌కో అధికారులు ప్రారంభించారు. ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో మొత్తం ఎనిమిది టర్బైన్లు ఉండగా, అందులో 1వ నంబరు టర్బైన్ బీహెచ్ఈఎల్ (ఇండియా)కు చెందినది కాగా, మిగిలిన ఏడు టర్బైన్లు జపాన్ దేశం నుంచి వచ్చినవి. ఎనిమిది టర్బైన్లలో 2, 4వ నంబరు టర్బైన్ మరమ్మతులకు గురై ఆరు నెలలు గడుస్తోంది. కాగా, నేటికీ జెన్‌కో అధికారులు మరమ్మతులు పూర్తి చేయలేదు. ప్రస్తుతం ఎగువ నుంచి భారీగా వరద వస్తున్నా, ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి అవకాశం లేకుండా పోయిందని నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద లేకపోవడంతో కేవలం 167మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను మాత్రమే ఉత్పత్తి చేశారు. అయితే టర్బైన్ల మరమ్మతులకు జపాన్ నుంచి నిపుణులు రావాల్సి ఉందని, అందుకే ఆలస్యమైందని జెన్‌కో ఎస్ఈ రఘురాం తెలిపారు.

రెండో పంటకు సాగునీరు : కలెక్టర్ నారాయణరెడ్డి •7లో..

పర్యావరణ సమతుల్యతను కాపాడాలి

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



చిట్యాలలో మాట్లాడుతున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, చిత్రంలో కలెక్టర్, ఎమ్మెల్యే

చిట్యాల, ఆగస్టు 5: పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం చిట్యాలలో నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలు నాటకపోవడం, ఉన్న మొక్కలను నరికివేస్తుండటంతో పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటోందన్నారు. గ్లోబల్‌వార్మింగ్ కారణంగా అతి, అనావృష్టి వాతావరణ పరిస్థితులు సంభవిస్తున్నాయన్నారు. ఉత్తర భారతదేశంలో అతివృష్టి, మన దగ్గర వర్షాలు లేకపోవడానికి వాతావరణ అసమతుల్యతే కారణమన్నారు. మన ఇంటిని ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో పరిసరాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు ప్రబలి చికున్‌గున్యా, డెంగీ వంటి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయన్నారు. 'స్వచ్ఛదనం, పచ్చదనం' కేవలం ఐదు రోజులు కార్యక్రమం కాదని, ఇది నిరంతరంగా ప్రజలు కొనసాగించాలన్నారు. కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, 'స్వచ్ఛదనం, పచ్చదనం' కార్యక్రమంలో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా, పచ్చగా ఉండేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఇళ్లలో ఎక్కువగా పండ్ల, పూల మొక్కలు నాటాలన్నారు. అనంతరం మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పూర్ణచందర్, మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు కోనేటి జడల పూలమ్మ, పందిరి గీత, జిట్ట పద్మ, జమాండ్ల జయమ్మ, కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, రెమిడాల లింగస్వామి, కనకదుర్గ ఆలయ చైర్మన్ అంజనేయులు పాల్గొన్నారు.

'ధరణి' సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

చిట్యాల: 'ధరణి'లో పెండింగ్ ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. సోమవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీచేశారు. రికార్డు గదిని పరిశీలించి రికార్డులు జాగ్రత్తగా భద్రపరచాలన్నారు. రెవెన్యూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. గ్రీవెన్స్‌లో వచ్చిన సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ కృష్ణ, తదితరులు ఉన్నారు.

కాస్తు కబ్జా నిర్ధారించి పాస్‌పుస్తకాలు ఇస్తాం

తిరుమలగిరి(సాగర్): కాస్తు కబ్జాలో ఉంటూ సేద్యం చేసుకుంటున్న రైతులను నిర్ధారించి పాస్‌పుస్తకాలు ఇస్తామని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతలపాలెం, నెల్లికల్లు గ్రామాల్లో రైతులతో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా మండలాన్ని ఎంపిక చేసిందన్నారు. ఐదుగురు తహసీల్దార్ల నేతృత్వంలో నిర్దేశించిన గ్రామాల్లో భూసమస్యలపై స్పెషల్ డ్రైవ్ ప్రతిరోజు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ భూముల్లో సేద్యంలో రైతులకు పాస్‌పుస్తకాలు ఇచ్చేందుకు సర్వే నిర్వహించి గ్రామాల్లోని నోటీస్ బోర్డులో వివరాలు ఉంచుతామన్నారు. అనంతరం అభ్యంతరాలను పరిశీలించి ఆన్‌లైన్ చేసి కొత్త పాస్‌పుస్తకాలు ఇస్తామన్నారు. అదేవిధంగా మండలంలోని ఎర్రచెరువుతండా ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్డీవో శ్రీనివాస్ రావు, తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ఉన్నారు.

సర్వీసు రూల్స్ సమస్యకు త్వరలో పరిష్కారం

టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న అంజిరెడ్డి

నల్లగొండ టౌన్, ఆగస్టు 5: ఉపాధ్యాయుల సర్వీసు రూల్స్ సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజిరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతీ ప్రాథమిక పాఠశాలకు పీఎస్ హెచ్ఎం పోస్టును మంజూరు చేయాలని, జీవో 11, 12ను సవరించి బీఈడీ చేసిన ఎస్టీటీ ఉపాధ్యాయులందరికీ పీఎస్ హెచ్ఎంగా పదోన్నతి కల్పించేందుకు టీఆర్‌టీఎఫ్ కృషి చేస్తోందన్నారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ పాఠశాలకు స్కావెంజర్‌ను ఇవ్వడం, ఉచిత విద్యుత్ అందించడం శుభపరిణామమన్నారు. 317 ఉత్తర్వులతో నష్టపోయిన ఉపాధ్యాయులందరికీ స్థానిక జిల్లాల్లో బదిలీ కోసం రాష్ట్ర సంఘం తరఫున కృషి చేస్తున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ విధానం రద్దుకు ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని, పీఆర్సీని ప్రకటించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబు, సంఘ రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు ముప్పిడి మల్లయ్య, నరేందర్‌రెడ్డి, సైదులు, జానకిరెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనెక్షన్ కోసం నిరీక్షణ

- వ్యవసాయ విద్యుత్ సర్వీసుల కేటాయింపుపై నిర్లక్ష్యం
- దరఖాస్తు చేసుకున్న రైతుల ఎదురుచూపు
- జిల్లాలో 11,083 దరఖాస్తులకు కలగని మోక్షం
- మండల కేంద్రాల్లో ఉండని అధికారులు, రైతులకు తప్పని తిప్పలు



నల్లగొండ టౌన్, ఆగస్టు 5: ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతోంది. ఇప్పటికే నాగార్జునసాగర్ జలాశయం నుంచి చెరువులకు నీటిని విడుదల చేశారు. ఆయకట్టుతోపాటు, నాన్‌ఆయకట్టులో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఈ సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా అప్రమత్తంగా ఉండాల్సిన ఎస్పీడీసీఎల్ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. జిల్లాలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ట్రాన్స్‌కో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జిల్లాలో విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడంతో వారి ఇష్టారాజ్యమైందనే విమర్శలు ఉన్నాయి. మంత్రుల కార్యక్రమాలు ఉన్నప్పుడు మాత్రమే వస్తున్న విద్యుత్ అధికారులు రైతుల సమస్యలపై స్పందించడం లేదు.

11,083 దరఖాస్తులు పెండింగ్‌లో

వర్షాకాలం సీజన్‌లో జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదవడంతో రైతులు బోరు బావుల ఆధారంగా విద్యుత్ మోటార్లతో వ్యవసాయం చేయాలని నూతన కనెక్షన్ల కోసం దరఖాస్తు చేశారు. అయితే ఆ దరఖాస్తులకు మోక్షం కలగకపోవడంతో అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఎస్పీడీసీఎల్ సంస్థ పరిధిలో జిల్లాలోని మూడు డివిజన్ల గత ఆర్థిక సంవత్సరంలో 17,776మంది, ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో 2,365 మంది వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 20,141 మంది రైతులు విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకోగా, గత ఏడాది వచ్చిన 17,776 దరఖాస్తుల్లో 8,372మందికి, ఈ ఏడాది దరఖాస్తు చేసుకున్న 2,365 మందిలో 686 మందికి మొత్తం 9,058 నూతన కనెక్షన్లు మంజూరు చేశారు. గత ఏడాది దరఖాస్తులు 9,404, ఈ ఏడాది రెండు నెలల్లో వచ్చిన దరఖాస్తులు 1,679 మొత్తం 11,083 పెండింగ్‌లో ఉన్నాయి. ఫలితంగా రైతులు విద్యుత్ కనెక్షన్ల మంజూరు కోసం ఎదురుచూస్తున్నారు.

అందుబాటులో ఉండని విద్యుత్ అధికారులు

జిల్లాలో విద్యుత్‌శాఖ పరిధిలో నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ మొత్తం మూడు డివిజన్లు ఉన్నాయి. ఈ డివిజన్లలో డీఈల పర్యవేక్షణలో ఏడీఈ, ఏఈలు పనిచేస్తుంటారు. మండలంలో ఏడీఈలు అందుబాటులో ఉండి ఏఈలతో సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి. డీఈలతోపాటు, కొంతమంది ఏడీఈలు, ఏఈలు స్థానికంగా అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. చాలామంది హైదరాబాద్ నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో వ్యవసాయ కనెక్షన్లపై అధికారుల పూర్తిస్థాయి పర్యవేక్షణ కొరవడింది. కార్యాలయాలకు వెళితే అధికారులు ఉండటం లేదని రైతులు చెబుతున్నారు.

సీఎండీ దృష్టి సారించాలి

జిల్లాలోని మూడు డివిజన్ల పరిధిలో 11వేలకు పైచిలుక వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్ ఉండటంపై జిల్లా మంత్రులు, సీఎండీ దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. జిల్లాలో సరైన వర్షపాతం లేకపోవడంతో విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే అధికారులు పట్టించుకోకపోవడంతో కనెక్షన్లు మంజూరు కావడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. గడిచిన మ డు నెలల నుంచి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రాగా, ఆ స్థాయిలో మంజూరు లేదు. ఇప్పటికైనా సీఎండీ దృష్టి సారించి పెండింగ్ దరఖాస్తులకు మోక్షం కల్పించాలని రైతులు కోరుతున్నారు.

వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో జాప్యం లేదు

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల విడుదలలో ఎలాంటి జాప్యం జరగడం లేదు. జిల్లా పెద్దగా పెండింగ్ దరఖాస్తులు లేవు. గతంలో వచ్చిన కొన్ని దరఖాస్తులే పెండింగ్‌లో ఉన్నాయి తప్ప ఎప్పటికప్పుడి వచ్చిన వాటిని వచ్చినట్టుగా విడుదల చేస్తున్నాం. ఎక్కడో ఒకటి రెండు చోట్ల తప్ప మిగతా అన్ని సెక్షన్ల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారు.

– చంద్రమోహన్,ఎస్ఈ నల్లగొండ

డీడీలు కట్టినా తప్పని తిప్పలు

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం నిబంధనలు ప్రకారం డీడీలు కట్టినా రైతులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు. డీడీ తీసి దరఖాస్తు చేసుకున్న వెంటనే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి ఎస్టిమేషన్ వేయాలి. కానీ, కొందరు అధికారులు కావాలని సీరియల్ పేరుతో కనీసం ఎస్టిమేషన్ వేయకుండా కాలయాపన చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరి కొందరు అధికారులు మామూళ్లు ముట్టజెప్పిన వారికి, ప్రజాప్రతినిధులు నుంచి ఒత్తిడి తెచ్చిన వారికి మాత్రమే విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వచ్చిన 11,083 దరఖాస్తుల్లో ఎంత మందికి ఎస్టిమేషన్ వేశారనే డాటా కూడా పర్యవేక్షణ సర్కిల్ కార్యాలయంలో లేకపోవడం గమనార్హం. జిల్లాలో మూడు డివిజన్ల పరిధిలో 2,32,363 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలో దరఖాస్తులు అధికంగా వచ్చాయి. దరఖాస్తులు వస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన యంత్రాంగం విఫలమైందన్న ఆరోపణలు ఉన్నాయి.

ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలి

ఎస్పీ శరత్‌చంద్ర పవార్



హెచ్‌సీ రతన్‌లాల్ కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం, ఆగస్టు 5: వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించేలా పోలీస్ అధికారులు పని చేయాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశించారు. ప్రతీ సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధితుల వినతులు తీసుకొని వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతీ పోలీస్‌స్టేషన్‌లో అధికారులు, సిబ్బంది బాధితులతో మర్యాదగా వ్యవహరిస్తూ వినతులు తీసుకోవాలన్నారు. సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలనను వేగంగా నిర్వహించి బాధితులకు సత్వరం న్యాయం అందించాలన్నారు. బాధితుల ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షిస్తామన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. భూ సమస్యలు, ఫైనాన్స్, భార్య, భర్త మధ్య వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చాయి. అనంతరం ఏఆర్ విభాగంలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతిచెందిన హెడ్‌కానిస్టేబుల్ రతన్‌లాల్ కుటుంబసభ్యులకు 'భద్రత' కింద ఎక్స్‌గ్రేషియాగా రూ.7,85,000 చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సంఘం అధ్యక్షుడు జయరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు రాజ్యాంగవిరుద్ధం

మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న మాలమహానాడు నాయకులు

నల్లగొండ క్రైం, ఆగస్టు 5: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడిలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును వివాదాస్పదమైనదిగా భావిస్తున్నామని, మాల, మాల ఉప కులాల సంఘాలన్నీ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకమన్నారు. తీర్పును సుప్రీం కోర్టు పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు సంబధించి ఏవైనా రాజ్యాంగ మార్పులు, నిర్ణయాలు తీసుకోవాలనుకుంటే రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరని అన్నారు. తీర్పును సుప్రీం కోర్టు పునఃపరిశీలన చేసి 11 మంది న్యాయమూర్తుల ధర్మాసనానికి పంపాలని డిమాండ్ చేశారు. సుప్రీం తీర్పును నిరసిస్తూ ఈనెల 7, 8,9 తేదీల్లో ఢిల్లీలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రేకల సైదులు, చింతపల్లి లింగమయ్య, అద్దంకి రవీందర్, చింతపల్లి బాలకృష్ణ, తెల్లమల్ల యాదగిరి, చలిచీమల యాదగిరి, పెరుమల్ల ప్రమోద్, గండమల్ల శ్రీను, మేడిపల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

'కస్తూర్బా' విద్యార్థినులు

మా హాస్టల్‌కు వద్దు

- తరలింపు నిర్ణయాన్ని రద్దుచేసుకోవాలి
- ఆదర్శ పాఠశాల విద్యార్థినుల ఆందోళన



విద్యార్థినులతో మాట్లాడుతున్న జీసీడీవో సరిత, ఎంఈవో బాలాజీనాయక్

వేములపల్లి, ఆగస్టు 5: కస్తూర్బా పాఠశాల విద్యార్థినులను తమ హాస్టల్‌కు తరలించవద్దని ఆదర్శ పాఠశాల విద్యార్థినులు డిమాండ్ చేశారు. సోమవారం రెండో రోజు ఆందోళనలో భాగంగా ప్రధాన గేటు వద్ద ఆదర్శ పాఠశాల విద్యార్థినులు సుమారు 2గంటల నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినులు మాట్లాడుతూ, ఆదర్శ పాఠశాల హాస్టల్ భవనంలోని 25 గదులకు, ఒక్కో గదిలో నలుగురు చొప్పున 100 మందికి అనుమతి ఉండగా, ప్రస్తుతం 80మంది వసతి పొందుతున్నారన్నారు. అయితే మాడ్గులపల్లికి కస్తూర్బా పాఠశాల చెందిన 230 మంది విద్యార్థినులను ఆదర్శ పాఠశాల హాస్టల్‌కు తరలించాలని ఏర్పాటుచేస్తున్నారని, ఇప్పటికే 80 మందిని తరలించారని, దీంతో తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్‌లో 25గదులకు, 15 గదులను కస్తూర్బా విద్యార్థినులకు కేటాయించడంతో ఇరుకైన గదులతో ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతోపాటు మరుగుదొడ్ల సమస్య కూడా ఎదురవుతుందన్నారు. కస్తూర్బా విద్యార్థినులకు ఆదర్శపాఠశాల హాస్టల్‌కు తరలింపును విరమించుకొని వారికి ప్రత్యామ్నాయం చూపాలని డిమాండ్ చేశారు. విద్యార్థినుల ఆందోళన విషయం తెలుసుకున్న జీసీడీవో సరిత, ఎంఈవో బాలాజీనాయక్ అక్కడికి చేరుకొని నచ్చజెప్పే ప్రయత్నంచేయగా వారు ససేమిరా అన్నారు. దీంతో ఆగస్టు 15 తరువాత కస్తూర్బా విద్యార్థినులను వేరే చోటుకు తరలిస్తామని లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. ఇదిలా ఉండగా, అధికారుల అనాలోచిత నిర్ణయాలతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కస్తూర్బా బాలికలు ఆవేదన వ్యక్తం చేశారు.

మూడు ఇసుక లారీల పట్టివేత

కోదాడ రూరల్, ఆగస్టు 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి అక్రమంగా మూడు లారీల్లో ఇసుకను తరలిస్తుండగా సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్‌రోడ్డు వద్ద పట్టుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రాత్రి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా లారీల్లో తరలిస్తున్న ఇసుకను గుర్తించి సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పగించినట్లు తెలిపారు. ఇసుక తరలిస్తున్న డ్రైవర్లు, ఓనర్లు షేక్ రసూల్, షేక్ అఫ్రోజ్, తాటి కొండల్‌రావు, పాములపాటి సీతారామయ్య, షేక్ మహ్మద్ రఫీలపై కేసు నమోదు చేశారు.

హరిహరులకు విశేష పూజలు


శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

భువనగిరి అర్బన్, ఆగస్టు 5: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండపై సోమవారం హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామిఅమ్మవార్లకు శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారికి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ.17,80,292 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు. యాదగిరీశుడిని భూగర్భ, గనుల శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, సీఎం చీఫ్ పీఆర్వో బోరెడ్డి ఆయోధ్యరెడ్డి, కవి, రచయిత అందెశ్రీ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కనగల్, ఆగస్టు 5: నల్లగొండ జిల్లా కనగల్ మండలకేంద్రంలోని ఓ ఇంట్లో నిల్వ చేసిన 40క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్, కనగల్ పోలీసులు సోమవారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. పట్టుబడిన బియ్యాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గ్రామానికి చెందిన కె. వెంకన్నపై కేసు నమోదు చేశారు. పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ విష్ణు హెచ్చరించారు.

ఆయకట్టు రెండు పంటలకు సాగునీరు

● నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీరు విడుదల చేసిన కలెక్టర్

నాగార్జునసాగర్, ఆగస్టు 5: నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది ఆయకట్టు రెండు పంటలకు సాగునీరు అందిస్తామని నల్లగొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. నాగార్జుసాగర్ ప్రాజెక్టు నీటి మట్టం పూర్తి స్థాయికి చేరువలో ఉన్నందున సోమవారం మధ్యాహ్నం క్రస్ట్ గేట్లను స్విచ్ఛాన్ చేసి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 8క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నామని, సాయంత్రానికి 14 క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తినీటిని దిగువకు విడుదల చేస్తామని తెలిపారు. ఇప్పటికే సాగర్ ఎడమ కాల్వ సాగునీటి కోసం నీరు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆయకట్టులో రెండు పంటలకు ఎలాంటి ఆటంకం లేకుండా సాగునీరు అందుతుందని ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎక్కడైనా కాల్వలు బలహీనంగా ఉంటే గుర్తించి మరమ్మతులు చేయిస్తామన్నారు. అందుకే ప్రస్తుతం కాల్వలకు కొద్దికొద్దిగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపారు. మరో నాలుగైదు రోజుల్లో ఎడమ కాల్వకు పూర్తి స్థాయిలో నీరు విడుదల చేస్తామన్నారు. ఎడమ కాల్వ పరిధిలో ఉన్న చెరువులు, కుంటలను నింపుతామన్నారు. రైతులు నీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వచ్చే వరదను బట్టి సాగర్ గేట్ల సంఖ్యను పెంచి మరింత నీటిని దిగువకు విడుదల చేస్తామన్నారు. సాగర్ క్రస్ట్‌గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నందున నది పరీవాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు సీఈ నాగేశ్వర్‌రావు, ఈఈ మల్లి ఖార్జున్‌రావు, డీఈ శ్రీనివాస్, జేఈ కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

దిగువ ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలి : సీఈ నాగేశ్వర్‌రావు

16 క్రస్ట్ గేట్ల ద్వారా 1,20,064క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 28,804 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కుడి కాల్వ ద్వారా 8259 క్యూసెక్కుల నీటిని, ఎడమ కాల్వ ద్వారా 4949 క్యూసెక్కుల నీటిని, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి మొత్తం 1,64,376 క్యూసెక్కుల నీరు విడుదలవుతుండగా ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు 10 క్రస్ట్ గేట్లను 12 అడుగుల మేరకు ఎత్తి, రెండు జలవిద్యుత్ కేంద్రాలల్లో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ 3,75,178 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

సాగర్‌లో పర్యాటకుల సందడి

సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను సోమవారం ఎత్తడంతో సాయంత్రం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకుల కృష్ణమ్మ అందాలను తిలకించేందుకు వచ్చారు. సాగర్ ప్రధాన డ్యాం పైకి ఎవరికీ అనుమతి లేకపోవడంతో పర్యాటకులు ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే దారిలో నిల్చోని క్రస్ట్ గేట్ల నుంచి కిందికి దూకుతున్న కృష్ణమ్మ అందాలను తిలకిస్తున్నారు. మంగళవారం నుంచి పర్యాటకుల రాక పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానడ్యాం వద్దకు రాకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాగర్ నుంచి సాగరం వైపు...





నాగార్జునసాగర్‌కు చేరుకున్న కృష్ణమ్మ.. సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తడంతో సాగరం వైపునకు పరుగులీడుతోంది. ఏడాదిగా బోసిపోయిన నది, పరీవాహక ప్రాంతమంతా ఒక్కసారిగా కృష్ణమ్మ గలగలలతో పులకరించాయి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను సోమవారం ఎత్తడంతో సాయంత్రం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకుల కృష్ణమ్మ అందాలను తిలకించేందుకు సాగర్‌కు వచ్చారు. సాగర్ ప్రధాన డ్యాం పైకి ఎవరికీ అనుమతి లేకపోవడంతో పర్యాటకులు ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే దారిలో నిల్చోని క్రస్ట్ గేట్ల నుంచి కిందకు దూకుతున్న కృష్ణమ్మ అందాలను తిలకిస్తున్నారు. పర్యాటకులు ఎవరూ రాకుండా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయడంతో పాటు రోప్‌లు కట్టారు.



వాయనం ఇస్తున్న నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



స్విచ్ ఆన్‌చేస్తున్న ప్రాజెక్టు సీఈ నాగేశ్వర్‌రావు



సాగర్ అందాలను తిలకించేందుకు వస్తున్న ఓ కుటుంబం



నిండుకుండలా నాగార్జునసాగర్ జలాశయం



నాగార్జునసాగర్ జలాశయంపై గస్తీ కాస్తున్న భద్రతా సిబ్బంది



సాగర్ అందాలను సెల్‌ఫోన్లలో బంధిస్తున్న పర్యాటకులు

స్నేహితుల రోజున విషాదం

● కేక్ కట్‌చేసి రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని ఒకరు ● బైక్‌పై అదుపుతప్పి మరొకరు మృతి

అర్వపల్లి, సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 5: స్నేహితుల దినోత్సవం రోజు విషాదం నింపింది. కేక్ కట్‌చేసిన తర్వాత బైక్‌పై వస్తుండగా సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలకేంద్రంలో కారు ఢీకొని ఒకరు మృతిచెందారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామంలో బైక్‌పై వస్తుండగా అదుపుతప్పి పడిపోయి మరొకరు మృతిచెందారు. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్(49) స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన అన్న కుమారులు లింగంపల్లి సైదులు, లింగంపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఆదివారం రాత్రి అర్వపల్లిలో కేక్ కట్‌చేశారు. అనంతరం వేర్వేరు బైక్‌లపై ఇంటికి వెళ్తుండగా 356 జాతీయ రహదారిపై సూర్యాపేట నుంచి అతివేగంగా వస్తున్న కారు బైక్‌ను ఢీకొంది. బైక్‌పై ఉన్న శ్రీనివాస్ సుమారు 20మీటర్ల వరకు ఎగిరిపడి తలకు తీవ్ర గాయాలై మృతిచెందాడు. పక్కనే ఉన్న తమ ఇంటికి ఒక్క నిమిషంలో చేరుకునేలోపు ఈ ప్రమాదం జరిగింది. శ్రీనివాస్ 15ఏళ్లుగా 104 వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భార్య అంజలి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు అర్వపల్లి ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు.



శ్రీనివాస్(ఫైల్)

బైక్‌పై వెళ్తుండగా..

సంస్థాన్‌నారాయణపురం మండలంలోని చిమిర్యాల గ్రామానికి చెందిన మల్లెపల్లి రాంరెడ్డి-విజయలక్ష్మి దంపతుల కుమారుడు మల్లెపల్లి శ్రీకాంత్‌రెడ్డి(37) ఆదివారం గ్రామంలో జరిగిన ఫంక్షన్‌కు వెళ్లాడు. స్నేహితులతో కలిసి సంతోషంగా గడిపాడు. తిరిగి రాత్రి బైక్‌పై ఇంటికి వెళ్తుండగా గ్రామ సమీపంలోని కల్వర్టు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడడంతో బండరాళ్లు తలకు అక్కడికక్కడే మృతిచెందాడు. రాత్రి ఎవరూ గమనించలేదు. సోమవారం ఉదయం వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తున్న వ్యక్తి రోడ్డు పక్కన ప్రమాదానికి గురైన బైక్ గుర్తించి పక్కనే గుంతలో చూశాడు. అక్కడ శ్రీకాంత్‌రెడ్డి మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జగన్ తెలిపారు.



శ్రీకాంత్‌రెడ్డి(ఫైల్)

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

కొండమల్లేపల్లి, ఆగస్టు 5: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండలంలో వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. పీఏపల్లి మండలం బాలాజీనగర్‌కు చెందిన మెగావత్ తావు(55) స్వగ్రామంలో కిరాణ దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. పక్షపాతానికి గురైన తావుకు ఒక చెయి మాత్రమే పని చేస్తుంది. ఒక్క చేతితోనే ఆటో నడుపుతుంటాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం కిరాణ సామాను తీసుకురావడానికి కొండమల్లేపల్లికి ఆటోలో వస్తుండగా కొండమల్లెపల్లి చౌరస్తా వద్ద అకస్మాత్తుగా కుక్క అడ్డ వచ్చింది. దీంతో అదుపు తప్పిన ఆటో డివైడర్‌ను ఢీకొంది. తావు తలకు తీవ్రగాయం కావడంతో చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. తావుకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. తావు కుమారుడు మెగావత్ రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు.



తావు(ఫైల్)

గుర్తు తెలియని వాహనం ఢీకొని..

పెద్దవూర మండలం పోతునూరు గ్రామానికి చెందిన జెనిగల మల్లేష్(25) కొండమల్లేపల్లి మండలకేంద్రంలో గల ట్రాక్టర్ షోరూంలో ఇటీవల విధుల్లో చేరాడు. రోజు మాదిరిగానే పనులు ముగిసిన తర్వాత తన సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం పోతునూరుకు వెళ్తుండగా స్థానిక సాగర్‌రోడ్డులో గల టూరిజం హోటల్ ఎదుట గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మల్లేష్ అక్కడికక్కడే మృతిచెందాడు. మల్లేష్‌కు భార్య, ఏడాదిలోపు కూతురు ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.



మల్లేష్(ఫైల్)

శాంతినగర్‌లో 141 కోడెదూడల పట్టివేత

అనంతగిరి, ఆగస్టు 5: సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలోని శాంతినగర్ గ్రామం వద్ద ఆదివారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తుండగా కోడెదూడలతో వెళ్తున్న డీసీఎం వ్యాన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని హనుమాన్ జంక్షన్ నుంచి హైద్రాబాద్‌కు 141 కోడెదూడలను ఎక్కించుకుని ఖమ్మం జిల్లా మీదుగా హైదరాబాద్‌కు తరలించేందుకు బయలు దేరారు. మండలంలోని శాంతినగర్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో డీసీఎంలో ఈ 141 కోడె దూడలను గుర్తించారు. వ్యాన్‌ను, అందులో ఉన్నటు కోడె దూడలను హైద్రాబాద్, మరంపల్లి గోశాలలకు తరలించారు. వ్యాన్ డ్రైవర్లు, గోశాలకు తరలిస్తున్న ఆరుగురు వ్యక్తులు ఎండి. జలీల్, శర్మ, పఠాన్ వసీంఖాన్, సంతోష్, వడ్లమూడి రాము, షేక్ మహ్మద్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



కోడెదూడలను తరలిస్తున్న డీసీఎంను పట్టుకున్న పోలీసులు

వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

గుండాల, సూర్యాపేటక్రైం, ఆగస్టు 5: యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లాలో వేర్వేరు కారణాలతో ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారు. గుండాల మండలంలోని వంగాల గ్రామానికి చెందిన చిప్పలపల్లి కుమారస్వామి(22) ఆరు సంవత్సరాలుగా మోత్కూరులో ద్విచక్రవాహనా మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ఇటీవల హైదరాబాద్‌కు వెళ్తానని తల్లిదండ్రులకు చెప్పడంతో వారు వారించారు. దీంతో మనస్తాపానికి గురైన కుమారస్వామి ఈ నెల 3వ తేదీన పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.



కుమారస్వామి(ఫైల్)

మానసికస్థితి సరిగా లేక...

సూర్యాపేట మండలం పిన్నాయిపాలెం గ్రామానికి చెందిన ఉప్పల మురళి(30) జిల్లా కేంద్రంలోని చింతలచెర్వు వద్ద గల చెరువు కట్ట సమీపంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మురళి మానసికస్థితి కొంతకాలంగా సరిగా లేదు. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స చేయించారు. అయినప్పటికీ మానసికస్థితి సరిగా లేకపోవడం, కొంతమేర ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో సోమవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి చింతల చెర్వు వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. మురళికి భార్య, కుమారుడు ఉన్నారు. మురళి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్‌స్పెక్టర్ జి. రాజశేఖర్ తెలిపారు.

అభివృద్ధి చేస్తా.. వచ్చే ఎన్నికల ఖర్చు మీదే

● మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



మాట్లాడుతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి


చౌటుప్పల్ టౌన్, ఆగస్టు 5: మునుగోడు నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా, అందుకు 2029లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అయ్యే ఖర్చులను ప్రజలే భరించి తనను గెలిపించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సభలో రాజగోపాల్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2023లో జరిగిన మునుగోడు ఉపఎన్నిక దేశంలోనే ఆసక్తిని కలిగించిందని అన్నారు. తనను ఓడించేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక కుట్రలు చేసిందని, అప్పటి ముఖ్యమంత్రి, మంత్రులుసహా ఆ పార్టీకి చెందిన 100మంది ఎమ్మెల్యేలు ఇక్కడే తిష్టవేసి డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారని ఆరోపించారు. ఓటర్లు పోలింగ్‌కు ముందు రోజు రాత్రి పూట కూడా తమ ఇళ్ల తలుపులు తెరిచే ఉంచి కరెంటు బల్బులను నిలుపకుండా డబ్బులు అందే వరకు నిద్రపోకుండా ఎదురుచూశారంట అని రాజగోపాల్‌రెడ్డి అనడంతో సభికుల్లో నవ్వులు విరబూశాయి. మునుగోడు పరిస్థితి తెలంగాణలో ఎక్కడా లేదని, ఎన్నికలు వస్తే ఇక్కడ పండగేనని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఖర్చుల కోసం ప్రజలే డబ్బులు ఎదురిచ్చి తనను గెలిపించాలని కోరారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల బాగోగులకే ప్రాధాన్యం ఇస్తానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

ముగ్గురు రిమాండ్‌కు తరలింపు

వలిగొండ, ఆగస్టు 5: కిరాణ దుకాణం నడుపుతూ మోసపూరితంగా పలువురు నుంచి రూ.కోటి 50లక్షలు అప్పులుగా తీసుకొని ఉడాయించిన ముగ్గురు సోదరు లను సోమవారం అరెస్టు చేసి జ్యుడిషయల్ రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రిభువనగిరి జిల్లా మండలం లోని గొల్నేపల్లి గ్రామనికి చెందిన కొర్లపల్లి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, అనిల్‌కుమార్ అన్నదమ్ములు, జీవనోపాధి కోసం కొన్ని సంవత్సరాల నుంచి అదే గ్రామంలో కిరాణ దుకాణం నడుపుతున్నారు. కిరాణ అవసరాల కోసం వడ్డీకి డబ్బులు కావాలని పలువురిని పదే పదే అడిగేవారు. వారిలో కొందరికి నెలవారిగా వడ్డీలు చెల్లించి రుణదాతలను నమ్మించారు. గుణగంటి హరిక నుంచి రూ.4.30లక్షలు చిరుగోని శ్వేత నుంచి రూ.2.30లక్షలు, మిర్యాల సాయికుమార్ నుంచి రూ.10.50లక్షలు, కుంభ వెంకట్‌రెడ్డి నుంచి రూ.13లక్షలు, మిర్యాల అంజయ్య నుంచి రూ.6లక్షలు, అవుశెట్టి రాములు నుంచి రూ.8లక్షలు అప్పు తీసుకున్నారు. (సుమారుగా కోటి 50లక్షలు) అప్పులుగా తీసుకొని జూలై 15 తేదీన ఇంటికి తాళం వేసి కుటంబసభ్యులందరూ ఉడాయించారు. దుకాణం తెరవకపోయేసరికి అప్పులు ఇచ్చిన వారికి ఆ వ్యాపారులపై అనుమానం కలిగి ఆరా తీయగా, వారు ఉడాయించినట్లు అర్థమైంది. జూలై 23న గంగాపురం దైవాదీనం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. తప్పించుకొని తిరుగుతున్న ముగ్గురు అన్నదమ్ములను అరెస్టు చేసి జ్యుడిషయల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

రచయిత్రి సుజాతాదేవి మృతి

నల్లగొండ టౌన్, ఆగస్టు 5: రచయిత్రి డొకల సుజాతాదేవి(77) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు సమీపంలోని చింతపల్లి గ్రామంలో 1947 ఏప్రిల్ 26వ తేదీన సీతామహాలక్ష్మి, నాగభూషణం దంపతులకు జన్మించారు. అడవిలో జంతువుల మధ్య సంభాషణలతో కథ నడిపిస్తూ అంతర్లీనంగా అనేక సామాజిక విలువలను బోధిస్తూ ఆమె రాసిన 'ఆటలో అరటిపండు' అనే చిన్న పిల్లల కథా సంకలనానికి 2013లో సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. ఎంఏ తెలుగు లిటరేచర్ చదివిన సుజాతాదేవి 'ఆహ్వానం' తెలుగు సాహిత్య పత్రిక, ఆంధ్రమహిళా సభ పబ్లికేషన్స్ విభాగం, సీపీ బ్రౌన్ అకాడమీల్లో అసిస్టెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. ఆమె భర్త డాక్టర్ నారాయణరావు ఆడిటర్. వీరికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం. పెద్ద కూతురు పద్మజ చిత్రకారిణి, రెండో కూతురు అంజలి సైకాలజిస్ట్, మూడో కూతురు నల్లగొండ పట్టణానికి చెందిన ఏచూరి శైలజ వ్యాపార రంగంలో ఉన్నారు.



అనుమానాస్పదస్థితిలో వృద్ధుడు మృతి

బీబీనగర్, ఆగస్టు 5: యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని పడమటిసోమారం గ్రామ శివారులోని ఓ వెంచర్‌లో అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతిచెందాడు. ఎస్ఐ రమేశ్ సోమవారం తెలిసిన వివరాల ప్రకారం... అశోక్‌నగర్ మల్లాపూర్‌కు చెందిన బొంత ముత్యాలు(60) పడమటి సోమవారం శివారులోని ఓ వెంచర్‌లో నాలుగు నెలలుగా సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఆదివారం రాత్రి వెంచర్ సమీపంలో బహిర్భూమికి వెళ్లి అక్కడే మృతి చెందాడు. సోమవారం తెల్లవారుజామున ముత్యాలు మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. ముత్యాలు భార్య నాగమ్మ తన భర్త మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నకిరేకల్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పా టిస్తే ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, మందుల సామేలు, వేముల వీరేశం, మండల, గ్రామాల ప్రత్యేకాధికారులు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో సోమవారం వారు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఐదు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం పట్టణాలు, గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గ్రామస్థులందరూ కలిసికట్టుగా గ్రామాల పరిశుభ్రతకు పాటుపడాలని అన్నారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో మొక్కలు నాటారు. మొక్కలను సంరక్షించాలని సూచించారు.

● మిర్యాలగూడ పట్టణాన్ని నెంబర్ వన్‌గా నిలపాలని ఎమ్మెల్యే బత్తుల



మిర్యాలగూడలో ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

లక్ష్మారెడ్డి కోరారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు. గాంధీ పార్కు, పాఠశాలలో తక్షణమే మరుగుదొడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కమిషనర్ యూసుఫ్, కౌన్సిల్ సభ్యులు, ఆర్డీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శేషగిరిశర్మపాల్గొన్నారు.

● శాలిగౌరారం మండలం జాలోనిగూడెంలో ఎమ్మెల్యే మందుల సామేలు పాల్గొని మాట్లాడారు. ప్రజలు పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం మొక్కలు నాటారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సామేలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామారావునాయక్, ఎంపీడీవో జ్యోతిలక్ష్మి, తహసీల్దార్ అబ్దుల్ సత్తార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లిలో డీఆర్‌డీఏ పీడీ నాగిరెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అంతకుముందు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుధాకర్, మాజీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● కట్టంగూరులోని జడ్పీ హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్ఞానప్రకాశ్‌రావు, హెచ్‌ఎం అంజయ్య పాల్గొన్నారు.

● అడవిదేవులపల్లి మండలకేంద్రంలో నిర్వహించిన 2కే రన్‌లో కార్యక్రమంలో ఎంపీడీవో కరుణాకర్‌రావు, ఎంపీవో మోసిన్‌బిన్ అహ్మద్, హెచ్‌ఎం వరలక్ష్మి, ఏపీవో సూరనాయక్, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

● డిండిలో ఎంపీడీవో డానియెల్ మాట్లాడుతూ ఇంకుడు గుంతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి జంగయ్య, నాయకులు సాయి, కలీం, రాధిక, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

● తిప్పర్తి మండలంలోని శిలార్‌మియాగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ పాఠశాలను ఆర్డీవో రవి పరిశీలించారు. పాఠశాలలో భోజనం, నీటి వసతుల అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి దస్రు, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఇండ్లూరు గ్రామంలో మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్లు, డ్రైనేజీలను శుభ్రం చేశారు.

● చందంపేట మండలంలో నిర్వహించిన పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో లక్ష్మీ, మాజీ ఎంపీపీ పార్వతీ చందునాయక్ పాల్గొన్నారు.

'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు

● దేవరకొండ మండంలోని కొండభీమనపల్లిలో మండల ప్రత్యేక అధికారిణి శ్రీలక్ష్మి, ఇన్‌చార్జి ఎంపీడీవో నీలిమా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దేవరకొండ పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మునిసిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ రహత్‌అలీ, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

● కేతేపల్లిలో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ డి.నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛత, పచ్చదనాన్ని పెంచేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. తహసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, మండల వైద్యాధికారి అర్చన కొండ్ర, ఎంపీవో నాగలక్ష్మి, ఏపీఎం యాదమ్మ, ఏవో పురుషోత్తం పాల్గొన్నారు.

● చింతపల్లిలో ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో శౌరిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి పాల్గొన్నారు.

● చండూరు మండలంలోని కొండాపురంలో హెచ్‌ఎం భూతం ముత్యాలు, పంచాయతీ కార్యదర్శి పాండురంగం ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భగవంత్‌రెడ్డి, ముత్యాలు, ఏ. నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు బి. రమణమ్మ, బి. విజయ తదితరులు పాల్గొన్నారు.



తిప్పర్తి : శిలార్‌మియాగూడెంలో మొక్కను నాటుతున్న ఆర్డీవో రవి

● చిట్యాల మండలంలోని ఉరుమడ్లలో నిర్వహించిన మండల ప్రత్యేక అధికారి శ్రవణ్ మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్చదనంతో గ్రామాలు కళకళలాడాలని అన్నారు. కార్యక్రమం లో ఎంపీడీవో జయలక్ష్మి పాల్గొన్నారు.



శాలిగౌరారం: జాలోనిగూడెంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

● తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, ఎంపీడీవో భిక్షంరాజు పాల్గొన్నారు.

● గుర్రంపోడు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కొప్పోలులోని పీహెచ్‌సీని డీఎస్వో వెంకటేశ్వర్లు సందర్శించారు. మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో మంజుల, డాక్టర్ భవానిచక్రవర్తి, నాగరాజు పాల్గొన్నారు.

● మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో మండల ప్రత్యేకాధికారి ఏడీఏ ఎల్లయ్య, ఎంపీడీవో మున్నయ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యూసుఫ్, శ్రీనివాస్, యాదయ్య పాల్గొన్నారు.

● కొండమల్లేపల్లిలో నిర్వహించిన 2 కె రన్‌లో ఆర్డీవో శ్రీరాములు పాల్గొన్నారు. పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ద్వారక్, డీఎల్‌పీవో రామ్మోహన్‌రావు, ఎంపీడీవో రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి డాకునాయక్, ఎంపీవో నర్సింహారావు పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లిలో నిర్వహించిన ర్యాలీలో మండల ప్రత్యేక అధికారి కె.నాగమల్లేశ్వర్‌రావు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకన్న, ఎపీవో శ్రీనివాస్, ఏపీఎం విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి భద్రయ్య పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను చిత్తశుద్ధితో అమలుచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

డిండి, ఆగస్టు 5: ఎన్నికల హామీలను ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో సోమవారం నిర్వహించిన మండల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రేషన్‌కార్డుతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరికి రుణమాఫీ చేయాలని కోరారు. సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు రైతు భరోసా ఇవ్వాలని, 15 ఎకరాల వరకు రైతు భరోసా వర్తింపజేయాలని కోరారు. ఎస్‌ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసేందుకు ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించే నిధులు సరిపోవన్నారు. పర్యావరణ అనుమతులు తీసుకొని ఎదుల రిజర్వాయర్ నుంచి డిండి ఎత్తిపోతలకు నీరు తీసుకోవాలన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా డిండి ప్రాజెక్టు నింపాలన్నారు. కాన్పూరులో నిర్వహించే శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు పల్లా నర్సింహారెడ్డి, నెల్లికంటి సత్యం, వెంకటరమణ, బుచ్చిరెడ్డి, కనకచారి, ఖైనుద్దీన్, బొల్లె శైలేజ్, తిప్పర్తి విజేందర్‌రెడ్డి, వెంకటయ్య, నూనె వెంకటేశ్వర్లు, నవీన్ పాల్గొన్నారు.

పట్టణవాసికి ప్రకృతి సేవా అవార్డు

మిర్యాలగూడ టౌన్, ఆగస్టు 4: పట్టణానికి చెందిన అవిరెండ్ల సందీప్‌కుమార్ ప్రకృతి సేవా అవార్డు అందుకున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మిత్రులతో కలిసి లక్ష విత్తనాలను సేకరించిన సందీప్‌ను ప్రజాహృదయం సంస్థ ప్రకృతి సేవా పురస్కారానికి ఎంపిక చేసింది. మహబూబాబాద్‌లో జరిగిన పర్యావరణ ప్రేమికుల రాష్ట్ర సదసులో సంస్థ వ్యవస్థాపకుడు దైద వెంకన్న సందీప్‌కు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ మిత్రుల సహకారంతోనే లక్ష విత్తనాలు సేకరించి ఖాళీ ప్రదేశాలు, రహదారులకు ఇరువైపులా చల్లినట్లు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతలను పెంచిందన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నల్లగొండ క్రైం, ఆగస్టు 5: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సూచించారు. ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో స్థానిక బాలిక జూనియర్ కళాశాలలో 'మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, ఆడపిల్లల రక్షణ - సోషల్ మీడియాపై ప్రభావం' అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా ఇంటర్ విద్యార్థులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సోషల్ మీడియాను కెరియర్ కోసం వాడుకోవాలన్నారు. విద్యార్థులు, యువకులు డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాలు, మత్తు ప దార్థాలకు దూరంగా ఉండి మంచిగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, వన్‌టౌన్ ఎస్ఐ శంకర్, ఎస్‌ఎఫ్ ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, ఆయా సంఘాల నాయకు లు కమ్మంపాటి శంకర్, మల్లం మహేష్, స్పందన, సంపత్, హర్షవర్ధన్, యశ్వంత్, నిశ్వంత్, ప్రశాంత్ నర్మద తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయమార్కెట్ కార్యదర్శిగా వెంకటేశం

మిర్యాలగూడ, ఆగస్టు 5: వ్యవసాయమార్కెట్ కమిటీ కార్యదర్శిగా వెంకటేశం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా హైదరాబాద్ గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న వెంకటేశం మిర్యాలగూడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన శ్రీధర్ హుజూర్‌నగర్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ మార్కెట్‌లోని సమస్యలను పరిష్కరించి సేవలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సీపీఐ మండల కార్యదర్శిగా దేప సుదర్శన్‌రెడ్డి

దేవరకొండ, ఆగస్టు 5: సీపీఐ దేవరకొండ మండల కార్యదర్శిగా దేప సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి తెలిపారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యదర్శిగా సుదర్శన్‌రెడ్డి, సహాయకార్యదర్శి నూనె రామస్వామి, కార్యవర్గ సభ్యులతో పాటు 33మంది కౌన్సిల్‌సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ సీపీఐ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

రైతులకు ఆసిఫ్‌నహర్ కాల్వ వరం : సామేలు

శాలిగౌరారం, ఆగస్టు 5: నాన్‌ఆయకట్టు రైతాంగానికి ఆసిఫ్‌నహర్ కాల్వ నిర్మాణం వరమని, ఈ కాల్వ ద్వారా త్వరలో 30 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని నాన్ ఆయకట్టు గ్రామాలకు సారు నీరందించే ఆసిఫ్‌నహర్ కాల్వ పనులను మండలంలోని అక్కెనపల్లి, శాలిగౌరారం మండలం భైరవునిబండ వద్ద ఎమ్మెల్యే సామేల్ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆసిఫ్‌నహర్ కాల్వను నిర్లక్ష్యం చేసిందని, తాను కాల్వ పరిస్థితిని గమనించి వెంటనే రూ. 5 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయినట్లు తెలిపారు. కాల్వ నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు వెంటనే రూ.1.30 కోట్లు చెల్లించి వారిని ఆదుకున్నామన్నారు. ఆసిఫ్ నహర్ కాల్వ పనుల్లో అక్కడక్కడ కల్వర్టులు వెడల్పు పూర్తి కాగానే నీటిని విడుదల చేస్తామన్నారు. ఈ కాల్వ పూర్తయితే మండలంలోని భైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఆకారం, వల్లాల, పెర్కకొండారం గ్రామాలకు సారు నీరందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, నాయకులు షేక్ ఇంతియాజ్ అహ్మద్, పాదూరి శంకర్‌రెడ్డి, దండ అశోక్‌రెడ్డి, కట్టగూరి సురేందర్‌రెడ్డి, చాడ సురేష్‌రెడ్డి, గోదల నరేందర్‌రెడ్డి, మల్లేష్, నర్సింహ, జనార్ధన్, శ్రీనివాస్, భిక్షంరెడ్డి, రంగారెడ్డి, కిషోర్ పాల్గొన్నారు.



కాల్వ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేలు

● ఎమ్మెల్యే సామేలు ఏపీఎం, వైద్యాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాలోనిగూడెంలో జరిగిన సభలో వెంటనే ఇక్కడి నుంచి బదిలీ చేసుకొని వెళ్లిపోవాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

మునుగోడు రూపురేఖలు మారుస్తా : ఆర్‌జీఆర్



రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, మునుగోడురూరల్, ఆగస్టు 5: నియోజకవర్గ కేంద్రమైన మునుగోడును అన్ని రంగాలుగా అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు పట్టణంతో పాటు మండలంలోని పలు కార్యక్రమల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చౌటుప్పల్- నల్లగొండ వైపున రూ.14కోట్లు, మునుగోడు- చండూరు వైపున గల ఆర్ అండ్‌బీ ప్రధాన రహదారి విస్తరణకు రూ.10 కోట్లు, పట్టణంలో 33(11కేవీ ఉపవిద్యుత్ కేంద్రం కేంద్రం నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పలువీధుల్లో పర్యటించి మురికి కాల్వలను పరిశీలించారు. కొత్తగా చేపట్టే అభివృద్ధి పనులు నిర్దేశించిన కాలంలో త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆ పనులను పూర్తి పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో మురికి కాల్వలు, నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని జక్కులవారిగూడెంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, డీపీవో మురళి, ఎంపీడీవో పూజ, తహసీల్దార్ నరేందర్, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండా పురుషోత్తం రెడ్డి, వేమిరెడ్డి సురేందర్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, సైదులు, శంకర్‌రెడ్డి, యాదయ్య, నాగరాజు, భాస్కర్, అన్వర్, రఘుపతిరెడ్డి, జిట్టగోని యాదయ్య పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల రహిత జిల్లాగా నిర్మించడమే లక్ష్యం

● ఏఎస్పీ రాములు నాయక్

నల్లగొండ క్రైం, ఆగస్టు 5: జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నిర్మించడమే లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని అడిషనల్ ఎస్పీ రాములునాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా ఎలాంటి మత్తు కలిగించే టాబ్లెట్లు, ఇంజక్షన్లు, మందులు విక్రయించవద్దని, అలా చేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని ప్రతీ మెడికల్ షాపు యజమాని సంబంధిత నార్కోటిక్ డ్రగ్స్ విక్రయించటానికి నిబంధనల ప్రకారం లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రిస్కిప్షన్ లేకుండా మందులు విక్రయిస్తున్నందున ఇటీవల నల్లగొండ, మిర్యాలగూడ ప్రాంతాల్లో మెడికల్ షాపులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆర్‌ఎంపీలకు ఎట్టి పరిస్థితులలో మత్తు మందులు విక్రయించవద్దని సూచించారు. జిల్లాలో ఎవరైనా రిపీటెడ్‌గా మత్తు మందులు వినియోగిస్తున్నట్లు తెలిస్తే సంబంధిత యజమానులు ఆ సమాచారాన్ని పోలీస్ కార్యాలయం డ్రగ్ కంట్రోల్ ఫోన్ నెంబర్ 8712670266కి తెలియజేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సమావేశంలో డీఎస్పీ శివరాం రెడ్డి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్, దుకాణాల నిర్వాహకులు సిరిపోలు వెంకటపతి, పరమాత్మ, గోవిందు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ రాములునాయక్

అధిక శబ్దం వచ్చే వాహనాల సమాచారం ఇవ్వాలి

● నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి

నల్లగొండ క్రైం, ఆగస్టు 5: జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న వాహనాలపై ప్రజలు, యువత పోలీసులకు ఫిర్యాదు చేయాలని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. కొంతమంది యువకులు బుల్లెట్ బైక్‌లకు అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను వినియోగిస్తూ రోడ్లపై వెళ్లేసమయంలో వాహనదారులు, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదే విధంగా కొన్ని బైకులతో పాటు అనుమతి లేకుండా కొన్ని వాహనాలు సైతం పోలీస్ హారన్స్‌ను వినియోగిస్తూ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ న్యూసెన్స్‌కు పాల్పడుతున్న వారిపై తమకు ఫిర్యాదు చేయాలన్నారు. న్యూసెన్స్ చేసే బైక్, కారు నంబర్ వచ్చేలా వీడియో, ఫొటోలను తీసి వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి 8712670141, టూటౌన్ సీఐ డానియల్ కుమార్ 8712670142 నెంబర్లకు వాట్సాప్, ఫోన్ కానీ చేసి ఫిర్యాదు చేయాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

కృష్ణా జలాలతో చెరువులు, కుంటలు నింపాలి : చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఆగస్టు 5: నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండిన దృష్ట్యా వరద నీరు వృథా పోకుండా జిల్లాలోని చెరువులు, కుంటలను నింపాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లిమండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పానగల్ ఉదయసముద్రాన్ని నీటితో నింపి అక్కడి నుంచి బి.వెల్లెంల ఉదయసముద్రం ఎత్తిపోతల ప్రాజెక్టుకు తరలించి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. బీవెల్లెంల ప్రాజెక్టు పూర్తి కోసం రూ. 150 కోట్లు విడుదల చేయాలని కోరారు. రుణమాఫీపై ప్రభుత్వానిది ప్రచార ఆర్భాటమేనని విమర్శించారు. రుణమాఫీ పేరుతో స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు యానాల అశోక్‌రెడ్డి, కొండూరు శంకర్, దుబ్బాక శ్రీధర్, మల్గ బాలకృష్ణ, పుల్లెంల వెంకట్, నడింపల్లి మహేష్, డీజే రాజు పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవు'

అడవిదేవులపల్లి, ఆగస్టు 5: మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సురేష్‌కుమార్ హెచ్చరించారు. మండలంలోని సర్వే నెం.431, 435లోని భూములను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నెం.431లో 3.08 ఎకరాల చౌతా ఇనామ్ ఇరువురు పట్టేదార్ల పేరిట ఉందని, దానికి సమీపంలోని ప్రభుత్వ భూమి సర్వే నెం.435లో కేవలం ముగ్గురు అసైనీలకు 6.20 ఎకరాలు మాత్రమే అసైన్మెంట్ చేయబడిందని, మిగతా 23.20 ఎకరాలు రాళ్లు రప్పలు ఉండి పడావుగా ఉందన్నారు. ఈ భూమిని ప్రభుత్వ అవసరాల కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ భూములను ఎవరైనా ఆక్రమించినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సాగర్ ప్రాజెక్టు నుంచి 8 గేట్ల ద్వారా దిగువకు నీటిని వదులుతున్నందున మండలంలోని సత్రశాల సమీపంలో గల కృష్ణానదిని ఆయన పరిశీలించి మాట్లాడారు. మత్స్యకారులెవరూ నదిలోకి చేపల వేటకు వెళ్లకూడదని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ శ్యామ్ ఉన్నారు.

'షాద్‌నగర్ ఘటనపై పోలీసులపై చర్యలు తీసుకోవాలి'

నల్లగొండరూరల్, ఆగస్టు 5: బంగారం దొంగతనం నెపంతో దళిత మహిళపై పోలీసులు విచారణ పేరుతో వివస్త్రను చేసి, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను వెంటనే డిస్మిస్ చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీనుతో ఆయన మాట్లాడారు. ఈ చర్యలకు పాల్పడిన షాద్‌నగర్ పోలీసులను తక్షణమే డిస్మిస్ చేసి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ ఏబీసీడీ వర్గీకరణపై రౌండ్‌టేబుల్ సమావేశం 10న

నల్లగొండ క్రైం, ఆగస్టు 5: ఎస్‌టీ ఏబీసీడీ వర్గీకరణపై ఈ నెల 10న నిర్వహించనున్న రౌండ్‌టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ కోరారు. పట్టణంలోని ఎన్జీ కళాశాల ఎదుట బాబుజగ్జీవన్‌రాం విగ్రహం వద్ద సమావేశం పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, విద్యావేత్తలు హాజరై పలు విషయాలను చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఎరుకల సంఘాల మేధావులు, ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ, టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మారపాక నరేందర్, రుద్రాకి ఏడుకొండలు, కోనేటి అంజయ్య, సురేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

నార్కట్‌పల్లి: పాఠశాల మూసివేసిన సమయంలో ప్రహరీ గోడ దూకి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే ఆకతాయిలపై కేసు నమోదు చేస్తామని ఎస్ఐ క్రాంతికుమార్ హెచ్చరించారు. నార్కట్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ, ప్రధాన గేటు ఎదుట సోమవారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు.

అడవిదేవులపల్లి: మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో టీపీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీవీఎస్ ఫణికుమార్, కాలం నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన టీచర్ల బదిలీలు, ఇతర సమస్యల పరిష్కారానికి సంఘం ఎంతో కృషి చేసిందన్నారు.

చందంపేట: బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వడ్త్య మంగ్యానాయక్ మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మండలం లోని కాచరాజుపల్లి గ్రామానికి చెందిన మంగ్యానాయక్ మృతి చెందడంతో ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. మంగ్యానాయక్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

శాలిగౌరారం: ప్రతీ తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.వెంకటేశం అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నుంచి ఆయన సభ్యత్వాలు సేకరించి మాట్లాడారు. విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా ప్రతి తరగతి గదికి ఒక ఉపాధ్యాయుని నియమించాలని డిమాండ్ చేశారు.

తిరుమలగిరి(సాగర్): మండలకేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలుర హాస్టల్‌కు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీష్ అన్నారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు. సొంత భవనం లేకపోవడంతో సుమారు 80 మంది విద్యార్థులు అవస్థలు పడుతున్నారని అన్నారు.

చింతపల్లి: చింతపల్లి ప్రాజెక్టు ఐసీడీఎస్ సీడీపీవోగా సక్కుబాయి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సీడీపీవో లావణ్యకుమారి బదిలీపై మునుగోడుకు వెళ్లారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రణాళికతో ముందుకు వెళ్తానని ఆమె తెలిపారు.

చిట్యాలరూరల్: మండలంలోని చిన్నకాపర్తి జడ్పీహెచ్‌ఎస్‌లో పూర్వ విద్యార్థి బెల్లంకొండ లింగస్వామి విద్యార్థులకు నోట్ బుక్కులు, విద్యా సామగ్రిని బహూకరించారు. పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి బోయపల్లి వెంకన్నగౌడ్ పంపిణీ చేశారు.

చిట్యాల: చిట్యాలలోని పశువైద్యశాల సిబ్బంది సమయపాలన పాటించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలైనా వైద్యశాల తాళం తీయలేదు. దీంతో పశువుల వైద్యం కోసం వచ్చే కాపరులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మర్రిగూడ: మండలంలోని దామెర బీమనపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, పాఠశాలకు 15 మంది జాతీయ నాయకుల చిత్రపటాలను అందించారు. ఈ సందర్భంగా ఉదావత్ లచ్చిరాం మాట్లాడుతూ కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్‌ను అడిగిన వెంటనే విద్యార్థులందరికీ నోట్ పుస్తకాలు పంపించారని, ఆయన సేవలను కొనియాడారు.

నల్లగొండ రూరల్: ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా కందుల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా రజియాబేగం, ఉపాధ్యక్షుడు ఎన్. రవికుమార్, కోశాధికారిగా బల్లెం ప్రణయతరంగ సభ్యులను ఎన్నుకున్నారు. ఇప్పటివరకు జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన సందీప్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

మర్రిగూడ: డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను ఆమోదించి పనులు పూర్తి చేయడానికి తగిన నిధులు కేటాయించాలని సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య డిమాండ్ చేశారు. ఈ నెల 9వ తేదీన జరిగే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం ప్రచార రథాన్ని శివన్నగూడెం గ్రామంలో నాయకుడు చంద్రమౌళితో కలిసి జెండాను ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల నాయకలు బొట్ట శివకుమార్, ఖైల సత్తయ్య, రాములు, శంకర్, అలివేలు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఎడుకోట్ల తండాకు చెందిన ఇరువురు యువకులు సర్కారు కొలువులు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారు. కాలనీకి చెందిన ధీరావత్ సైదులునాయక్, ధీరావత్ చంద్రశేఖర్‌లు ఇంజనీర్ కొలువులు సాధించారు. పంచాయతీరాజ్‌శాఖలో ఏఈఈలుగా ఎంపిక కావడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

చిట్యాలరూరల్: మండలం సుంకెనపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. గ్రామంలో సంతకాల సేకరణ చేపట్టారు. 15 సంవత్సరాలుగా తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు రావడంలేదని, తమ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

చిట్యాలరూరల్: మండలంలోని వెలిమినేడు జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థుల సౌకర్యార్థం హెటిరో ఫార్మా ల్యాబ్ సౌజన్యంతో రూ.4లక్షల విలువైన కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. ల్యాబ్‌ను సీఎస్ఆర్ హెడ్ సుధాకర్, జీహెచ్ హెచ్ఆర్ ఉపేందర్‌రెడ్డి, హెచ్ఎం నర్సిరెడ్డితో కలిసి ప్రారంభించారు.

నల్లగొండ క్రైం: గత ప్రభుత్వంలో అధికారులు కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్ అందుబాటులోకి రాకుండా పోయిందని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ సక్రూనాయక్ ఆరోపించారు. జిల్లాలో గిరిజన జనాభా ఎక్కువగా ఉందని, విద్యార్థుల కోసం నిర్మించిన ట్రైనింగ్ సెంటర్ అందుబాటులోకి తీసుకరాకపోవడం దారుణమన్నారు. ఈ ట్రైనింగ్ సెంటర్‌లో గిరిజన నిరుద్యోగులకు గ్రూప్ 1,2, 4,ఎస్ఐ, కానిస్టేబుల్, టైలరింగ్, వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి శిక్షణ ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు.

మర్రిగూడ: రేషన్ బియ్యం ప్రజా పంపిణీలో నిర్లక్ష్యం తగదని తహసీల్దార్ శ్రీనివాస్ హెచ్చరించారు. మండలకేంద్రంలో నూతన రేషన్ షాపును ఆయన ప్రారంభించారు. డీలర్లు సమయపాలన పాటించి రేషన్ సరుకులను పంపిణీ చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీలర్ వెంకటంపేట ఆంజనేయులు, పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, నర్సింహ, నీలిమాచంద్రశేఖర్, రవీందర్‌రావు, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.